# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :02 సంచిక : 111 పేజీలు :08 ఎడిటర్ వి శ్రీనివాసరావు గురువారం జులై 10 2025


## నా పాలనకు నోబెల్ బహుమతి ఇవ్వాలి

ఢిల్లీలో ముఖ్యమంత్రిగా తాను అందించిన పాలనకు గాను తనకు నోబెల్ బహుమతి ఇవ్వాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా తాను ఎంతో అభివృద్ధి చేశానని ఆయన స్పష్టం చేశారు. పంజాబ్‌లోని మొహాలీలో బుధవారం జరిగిన ఒక బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు."ఢిల్లీలో మా ప్రభుత్వం అధికారంలో ఉన్నంత కాలం మమ్మల్ని సరిగ్గా పనిచేయనీయకుండా అడ్డుకున్నారు.



2

## చైనాతో కాదు, టిబెట్‌తోనే మాకు సరిహద్దు:

-అరుణాచల్ సీఎం పెమా ఖండు కీలక వ్యాఖ్యలు

-అరుణాచల్‌కు చైనాతో సరిహద్దు లేదన్న సీఎం పెమా ఖండు

-తమ సరిహద్దు టిబెట్‌తోనేనని వ్యాఖ్య

అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండు, చైనాకు గట్టి షాకిచ్చేలా కీలక వ్యాఖ్యలు చేశారు. అరుణాచల్ ప్రదేశ్‌కు చైనాతో అసలు సరిహద్దే లేదని, తమ రాష్ట్రానికి టిబెట్‌తో మాత్రమే సరిహద్దు ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదంపై కొత్త చర్చకు దారితీశాయి.



2



## ఢిల్లీకి చేరిన కుర్చీ పంచాయతీ..

### కర్ణాటకలో అసలేం జరుగుతోంది?

-సీఎం సిద్ధూ, డిప్యూటీ సీఎం డీకే హస్తిన పర్యటన

-బెంగళూరులో ఎమ్మెల్యేలతో చర్చిస్తున్న పార్టీ ఇన్‌చార్జ్ సుర్జేవాలా

-నాయకత్వ మార్పుపై పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ

-కర్ణాటక సీఎం మార్పుపై మరోసారి ఊహాగానాలు

2



## మంత్రులకు చంద్రబాబు వార్నింగ్

-మంత్రుల పనితీరుపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి

-విపక్షాల తప్పుడు ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని ఆదేశం

-పనితీరు బాగోకపోతే కొత్తవారికి అవకాశం ఇస్తానని స్పష్టీకరణ

పనితీరు మెరుగుపరుచుకోకపోతే పదవులు ఉండవంటూ తన కేబినెట్ సహచరులకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. ప్రతిపక్షాలు చేసే దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టడంలో విఫలమైతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అమరావతిలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆయన మంత్రుల పనితీరుపై కీలక వ్యాఖ్యలు చేశారు.ప్రస్తుత రాజకీయాలు కేవలం సబ్జెక్టు ఆధారంగా కాకుండా, ప్రచారాలపైనే ఎక్కువగా నడుస్తున్నాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో మంత్రులు అన్ని విషయాలపై సకాలంలో స్పందించాలని గట్టిగా సూచించారు. "విపక్షాల తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడే తిప్పికొట్టకపోతే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. మీరు సరిగా స్పందించకపోతే మీ స్థానంలో కొత్తవాళ్లు వస్తారు. ఇక మంత్రులు రోజులు లెక్కపెట్టుకోవాల్సి వస్తుంది" అని ఆయన హెచ్చరించారు.వైసీపీ నాయకులు మహిళల పట్ల కూడా అసభ్యంగా మాట్లాడుతున్నారని, వారి నిజ స్వరూపాన్ని ప్రజల ముందు ఉంచాల్సిన బాధ్యత మంత్రులపై ఉందని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వానికి నష్టం కలిగించే ఏ చిన్న విషయాన్ని కూడా ఉపేక్షించవద్దని, ప్రజాక్షేత్రంలో వాస్తవాలను బలంగా వినిపించాలని ఆయన ఆదేశించారు.

## రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్రమంత్రి గ్రీన్ సిగ్నల్..



2

## ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటు..

### - పురందేశ్వరి ఫైర్

-ఆ వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని విమర్శ

-మహిళలను అవమానించడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారిందని మండిపాటు

- ప్రసన్నకుమార్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్



2

## నా పర్యటనను డైవర్ట్ చేయడానికే ప్రసన్నపై దాడి: జగన్ ఫైర్

-పసన్నకుమార్ రెడ్డి ఇంటిపై దాడి పథకం ప్రకారమే జరిగిందన్న జగన్

-ప్రసన్నను అంతం చేయాలనే లక్ష్యంతోనే దాడి చేశారని ఆరోపణ

-రెడ్ బుక్ రాజ్యాంగంతో పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపాటు

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఏపీలోని కూటమి ప్రభుత్వంపై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నెల్లూరు జిల్లా కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై జరిగిన దాడిని ఖండిస్తూ, ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రోద్బలంతో జరిగిన హత్యాప్రయత్నమేనని సోషల్ మీడియా వేదికగా సంచలన ఆరోపణలు చేశారు.పోలీసుల సమక్షంలోనే టీడీపీకి చెందిన రౌడీలు ఈ దాడికి పాల్పడ్డారని జగన్ ఆరోపించారు.



2

## రాజకీయ పార్టీలలో విభేదాలు, గొడవలు సహజమే:

### -మంత్రి వివేక్

-ప్రేమ్ సాగర్ రావుతో విభేదాలపై వివేక్ స్పందన

-జిల్లాకు ఎమ్మెల్యేనే రాజు అని వ్యాఖ్య

-అందరినీ కలుపుకుని ముందుకెళ్తామన్న వివేక్



2



2

## ఈ నెల 17న ఒక్క రైలును కూడా కదలనివ్వం: కవిత

-42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించాలన్న కవిత -ఎన్డీయేలో బీసీ వ్యతిరేకత పాతుకుపోయిందని విమర్శ

# ఢిల్లీకి చేరిన కుర్చీ పంచాయతీ..

కర్ణాటకలో ముఖ్యమంత్రి పదవి మార్పుపై జరుగుతున్న ప్రచారం ఇప్పుడు ఢిల్లీకి చేరింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇద్దరూ ఒకేసారి హస్తినలో పర్యటిస్తుండటంతో రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు ఊపందుకున్నాయి. కొందరు ఎమ్మెల్యేలు నాయకత్వ మార్పును కోరుతున్నారనే వార్తల నేపథ్యంలో, ఇద్దరు కీలక నేతలు కాంగ్రెస్ అధిష్టానంతో సమావేశం కానున్నారనే ప్రచారం ఈ ఊహాగానాలకు ఊతమిస్తోంది.అయితే, ఈ పర్యటన పూర్తిగా రాష్ట్ర అభివృద్ధి పనులకు సంబంధించిందేనని అటు సిద్ధరామయ్య, ఇటు డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన డీకే శివకుమార్, తాను రాష్ట్ర నీటిపారుదల ప్రాజెక్టులకు నిధుల గురించి చర్చించేందుకు వచ్చానని తెలిపారు. మంత్రివర్గంలో ఎలాంటి మార్పులు ఉండబోవని ఆయన తేల్చిచెప్పారు. "సీఎం సిద్ధరామయ్య రక్షణ మంత్రితో సమావేశం కోసం వచ్చారు. మా పర్యటనలన్నీ అభివృద్ధి కోసమే" అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కోరానని, ఆయన పాట్నా పర్యటన నుంచి తిరిగి రాగానే కలుస్తానని డీకే వివరించారు.మరోవైపు, పార్టీ కర్ణాటక ఇన్‌చార్జ్ రణ్‌దీప్ సుర్జేవాలా బెంగళూరులో ఎమ్మెల్యేలతో సమావేశమవుతున్నారు. దీనిపై డీకే స్పందిస్తూ, జిల్లా స్థాయిలో పార్టీని పునర్వ్యవస్థీకరించాలని అధిష్టానం కోరుతోందని, దానిపైనే సుర్జేవాలా కసరత్తు చేస్తున్నారని చెప్పారు. 2023లో కాంగ్రెస్ ఘన విజయం సాధించినప్పటి నుంచి సీఎం పదవిపై చర్చ కొనసాగుతూనే ఉంది. అప్పట్లో కుదిరిందని చెబుతున్న ఒప్పందం ప్రకారమే మార్పు జరగనుందనే వాదనలు వినిపిస్తున్నా, కాంగ్రెస్ దీనిపై అధికారికంగా స్పందించలేదు. నేతలు అభివృద్ధి పనులని చెబుతున్నప్పటికీ, ఒకేసారి ఇద్దరూ ఢిల్లీలో ఉండటం కర్ణాటక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్రమంత్రి గ్రీన్ సిగ్నల్..

తెలంగాణకు అవసరమైన యూరియా కోటాను పెంచాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. రాష్ట్ర రైతాంగానికి ఎరువుల కొరత రాకుండా చూస్తామని హామీ ఇచ్చింది. అయితే, అదే సమయంలో రాష్ట్రంలో యూరియా వాడకం పెరగడంపై ఆందోళన వ్యక్తం చేసింది.ఇటీవల ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులతో భేటీ అయి రాష్ట్రానికి యూరియా కోటాను పెంచాలని కోరారు. ఈ విజ్ఞప్తిపై స్పందించిన కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా, రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా యూరియాను వెంటనే సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. సరఫరా అయిన యూరియాను వ్యవసాయేతర పనులకు మళ్లించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అన్ని జిల్లాలకు సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు.అదే సమయంలో, తెలంగాణలో యూరియా వాడకం పెరగడంపై మంత్రి నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. 2024-25 యాసంగి సీజన్‌లో రాష్ట్రంలో యూరియా అమ్మకాలు ఏకంగా 21 శాతం పెరిగాయని ఆయన గుర్తు చేశారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ సాగును ప్రోత్సహించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని తెలిపారు. 'ప్రణామ్' పథకం కింద రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని ఆయన వివరించారు.

# రాజకీయ పార్టీలలో విభేదాలు, గొడవలు సహజమే

మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుతో తనకు విభేదాలు ఉన్నాయంటూ వస్తున్న ప్రచారానికి రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి తెరదించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయంపై స్పష్టత ఇచ్చారు. "జిల్లాకు ఎమ్మెల్యేనే రాజు. ఆ రాజుకు మంత్రులుగా మా సహాయం అవసరమైతే తప్పకుండా చేసి పెడతాం" అని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలలో గ్రూపులు, గొడవలు చాలా సాధారణమని, రాష్ట్రంలోని ప్రతి పార్టీలోనూ ఇలాంటివి ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో, "బీఆర్ఎస్‌లో కేటీఆర్, కవిత మధ్య గొడవలు లేవా?" అని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీలో పాత, కొత్త నేతలందరినీ కలుపుకొని ముందుకు వెళ్తామని వివేక్ తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను మీనాక్షి నటరాజన్ గుర్తిస్తున్నారని, అందరికీ తగిన అవకాశాలు వస్తాయని భరోసా ఇచ్చారు.ఇదే సందర్భంగా ఆయన గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మంత్రులను కలవడానికి కూడా ప్రజలకు అవకాశం ఉండేది కాదని ఆరోపించారు. తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలా కాదని, పాశమైలారం ఘటన జరిగిన వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శించి ధైర్యం నింపారని గుర్తుచేశారు. గతంలో కొండగట్టులో అంత పెద్ద ప్రమాదం జరిగినా కేసీఆర్ కనీసం అటువైపు వెళ్లలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా మంత్రులను కలుస్తున్నారని అన్నారు. కార్మికులు, గిగ్ వర్కర్ల హక్కుల కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి కనీస వేతనం అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వివేక్ హామీ ఇచ్చారు.

# మెగా పీటీమ్ స్ఫూర్తితో కళాశాలకు విరాళం




(శుభోదయం న్యూస్), బిట్రగుంట: తల్లికి వందనం నిధులను నేరుగా తల్లుల ఖాతాలకు అందించిన ప్రభుత్వం మెగాతల్లితండ్రులుటీచర్స్ మీటింగ్స్ నిర్వహణకు ఆదేశించినది.విద్యార్థుల చదువులకుప్రోత్సాహం అందించాలనేకార్యక్రమంలో భాగంగాదాతలుముందుకువస్తున్నారు. ప్రభుత్వ జూనియర్స్ కళాశాల, బిట్రగుంటకుఅదేగ్రామానికిచెందిన దాతపరిమిసీతారామయ్యబుదవారం తనతల్లికీర్తిశేషులుపరిమి కనకదుర్గా%శీ%బజ్ఞాపకార్థం25ప్లాస్టిక్ కుర్చీలు,యూనివర్సల్ పబ్లిక్ అడ్రస్సింగ్ సౌండ్ సిస్టం,వివిధ క్రీడాలకుసంబందించినక్రీడాపరికరాలతోపాటువాలీబాల్,బాల్ బాడ్మింటన్,టెన్నికోయిట్,షటిల్ కోర్టులనుకూడాఏర్పాటుచేసారు.గత సంవత్సరంవలె విద్యార్థులుక్రీడాంశాలకుసంబంచిన పరీక్షలలో స్టేట్,నేషనల్ కు ఎంపికకావాలనిఆకాక్షించారు. విద్యార్థులచదువులకుమరింత ప్రోత్సాహంఅందిస్తానని,కళాశాల వినియోగించుకోవాలన్నారు. కళాశాలలోబ్లడ్ గ్రూపింగ్, ఫిసికల్ టెస్టులు మెగాపీటీమ్ లోభాగంగాబుధవారం నిర్వహించడం జరిగిందనిగురువారంకళాశాలలో జరిగేమెగాపీటీమ్ నందు తల్లితండ్రులుఅందరూపాల్గొవాలని ప్రిన్సిపాల్ కోరారు.కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపాల్ డా. జి. శ్రీనివాసరావు, దాతపరిమిసీతారామయ్య , ఇంచార్జిపీడీసుదీప్ణకుమార్, కోవూరుపల్లి పీహెచ్సి డాక్టర్ రామ కృష్ణ ,పీహెచ్.సిసిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు

గుడ్లూరు,

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు. కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశానుసారం మండల కేంద్రమైన గుడ్లూరులోని ఎస్సీ కాలనీ, మిట్టపాలెం, గుడ్లూరు మండలంలోని గుండ్లపాలెం, నాయుడుపాలెం గ్రామపంచాయతీలలో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. గుడ్లూరులో జరిగిన కార్యక్రమంలో మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ,టిడిపి నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, దామా వెంకటేశ్వర్లు, రావూరి వేణుగోపాల్, జాజులు శ్రీనివాసులు ,మలిశెట్టి కోటేశ్వరరావు, జానకి రామయ్య పాల్గొన్నారు. నాయుడుపాలెం, గుండ్లపాలెం గ్రామాలలో జరిగిన కార్యక్రమం నందు గుడ్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గ్రామపార్టీ అధ్యక్షులు, జొన్నలగడ్డ రమేష్ బాబు క్లస్టర్ ఇంచార్జిలు, ఉమ్మినేని సుబ్బారావు, చిత్తారి మల్లికార్జున, గ్రామ నాయకులు బబ్బూరి నాగేశ్వరరావు, చౌటూరి చెంచయ్య, రమేష్, పిగిలి వెంకట నరసింహం, పద్మ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మేకల మాల్యాద్రి, వీరం రాజు, మల్లికార్జున, నాయుడుపాలెం,గుండ్లపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నా పాలనకు నోబెల్ బహుమతి ఇవ్వాలి

అయినా ఎంతో పనిచేశాం. నేను చేసిన పనులకు, నా పాలనకు గాను నాకు నోబెల్ బహుమతి ఇవ్వాలని నేను భావిస్తున్నాను" అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. బీజేపీ పాలనలో ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా తమ మొహల్లా క్లినిక్‌లను బుల్డోజర్లతో కూల్చివేశారని ఆయన ఆరోపించారు. "మేం ఎన్నో కష్టాల మధ్య మొహల్లా క్లినిక్‌లు కడితే, వాళ్లు ఐదు క్లినిక్‌లను కూల్చివేశారు. దీనివల్ల వాళ్లకు ఏం లభించింది?" అని ఆయన ప్రశ్నించారు.గత నాలుగు నెలలుగా ఢిల్లీలో తమ పాలనాధికారాలు తగ్గిన తర్వాత, బీజేపీ అధికారంలోకి వచ్చాక పరిస్థితి దారుణంగా తయారైందని కేజ్రీవాల్ విమర్శించారు. "ప్రస్తుతం ఢిల్లీ ప్రజలకు ఆప్ విలువ తెలుస్తోంది. బీజేపీ పాలనలో మొహల్లా క్లినిక్‌లు మూతపడుతున్నాయి. ఆసుపత్రుల్లో ఉచిత మందులు, పరీక్షల సౌకర్యం ఆగిపోయింది. నగరం అంతా చెత్తతో నిండిపోయింది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తమ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 20 వేల లీటర్ల ఉచిత నీటిని అందించిందని గుర్తుచేశారు. విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. దేశంలో రాజకీయ చర్చల స్వరూపాన్నే తాము మార్చేశామని, ఒకప్పుడు ప్రైవేటీకరణ గురించే మాట్లాడిన వారు ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల గురించి చర్చిస్తున్నారని ఆయన వివరించారు.

# నా పర్యటనను డైవర్ట్ చేయడానికే ప్రసన్నపై దాడి:

ఆరుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ప్రసన్నకుమార్‌రెడ్డిని అంతం చేయాలనే లక్ష్యంతోనే ఈ దాడి జరిగిందన్నారు. వయసు పైబడిన ఆయన తల్లిని సైతం భయపెడుతూ టీడీపీ గూండాలు బీభత్సం సృష్టించారని, ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన భయంకర దాడి అని జగన్ పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఒక నేతను లక్ష్యంగా చేసుకుని ఇంత దారుణంగా దాడి చేయడం ఎప్పుడూ చూడలేదన్నారు.చిత్తూరు జిల్లాలో మామిడి రైతుల సమస్యలను తెలుసుకునేందుకు తాను చేపట్టిన పర్యటన నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ దాడికి కుట్ర పన్నారని జగన్ ఆరోపించారు. ప్రజా సమస్యలు చర్చకు రాకుండా, ఈ దాడి గురించే రాష్ట్రమంతా మాట్లాడుకోవాలనేది వారి పథకమని విమర్శించారు. చంద్రబాబు తన 'రెడ్ బుక్' రాజ్యాంగంతో ఇలాంటి దాడులు చేయిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని జగన్ మండిపడ్డారు. హింస ద్వారా, కక్ష సాధింపు రాజకీయాల ద్వారా ప్రతిపక్షం గొంతు నొక్కలేరని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

# చైనాతో కాదు, టిబెట్‌తోనే మాకు సరిహద్దు:

ప్రముఖ వార్తా సంస్థ పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పెమా ఖండు ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంటర్వ్యూలో భాగంగా, అరుణాచల్ ప్రదేశ్ చైనాతో 1200 కిలోమీటర్ల సరిహద్దును పంచుకుంటుందని విలేకరి ప్రస్తావించగా, సీఎం ఖండు వెంటనే కలగజేసుకున్నారు. "ఈ విషయంలో నేను మిమ్మల్ని సరిదిద్దాలి. మాకు చైనాతో కాదు, టిబెట్‌తో సరిహద్దు ఉంది" అని ఆయన వివరించారు. భారతదేశంలోని ఏ రాష్ట్రానికీ చైనాతో సరిహద్దు లేదని ఆయన అన్నారు.చారిత్రక అంశాలను ప్రస్తావిస్తూ, 1950లో చైనా టిబెట్‌ను బలవంతంగా ఆక్రమించుకుందని పెమా ఖండు గుర్తుచేశారు. "అధికారికంగా టిబెట్ ఇప్పుడు చైనా ఆధీనంలో ఉందని మాకు తెలుసు. కానీ వాస్తవానికి మా సరిహద్దు ఎప్పుడూ టిబెట్‌తోనే ఉండేది. అరుణాచల్ ప్రదేశ్ భూటాన్, మయన్మార్‌లతో పాటు టిబెట్‌తో అంతర్జాతీయ సరిహద్దులను పంచుకుంటోంది" అని ఆయన తెలిపారు.అరుణాచల్ ప్రదేశ్‌ను తమ భూభాగంలోని దక్షిణ టిబెట్ (జాంగ్నాన్) అని చైనా చాలాకాలంగా వాదిస్తోంది. తమ మ్యాపుల్లో కూడా చూపిస్తూ వివాదాన్ని రాజేస్తోంది. అయితే, చైనా వాదనలను భారత్ ఎప్పటికప్పుడు తీవ్రంగా ఖండిస్తూ వస్తోంది. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమని తేల్చి చెబుతోంది. ఈ నేపథ్యంలో పెమా ఖండు చేసిన వ్యాఖ్యలు చైనా వాదనను మరింత బలహీనపరిచేలా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటు..

కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని ఉద్దేశించి వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలు సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.మహిళలను కించపరిచేలా మాట్లాడటం వైకాపా నాయకులకు ఒక అలవాటుగా మారిపోయిందని పురందేశ్వరి విమర్శించారు. ఒక మహిళా శాసనసభ్యురాలిపై ఇంతటి అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని అన్నారు. ప్రసన్నకుమార్ రెడ్డి తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినా, వ్యక్తిగత దూషణలకు, ముఖ్యంగా మహిళల గౌరవానికి భంగం కలిగించే మాటలకు తావులేదని పురందేశ్వరి స్పష్టం చేశారు. వైసీపీ నాయకత్వం ఇలాంటి నేతలపై చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.

# ఈ నెల 17న ఒక్క రైలును కూడా కదలనివ్వం: కవిత

బీసీ రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వంతో ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమవుతున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న తలపెట్టిన 'రైల్ రోకో'ను విజయవంతం చేస్తామన్నారు. ఆ రోజు డెక్కన్ నుంచి ఢిల్లీ వైపు ఒక్క రైలును కూడా కదలనివ్వబోమని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిలో బీసీ వ్యతిరేకత పాతుకుపోయిందని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. తాను ఓబీసీ అని చెప్పుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, ఇప్పుడు బీసీ వర్గాలకు న్యాయం చేసే గొప్ప అవకాశం వచ్చిందని కవిత అన్నారు. తెలంగాణ పంపిన బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించేలా ఆయన చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 243(డి) ప్రకారం, పెంచిన రిజర్వేషన్లను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి అధికారం ఉందని, కేవలం ఒక జీవో జారీ చేస్తే సరిపోతుందని ఆమె గుర్తుచేశారు. ఇదే క్రమంలో, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ జాగృతి పోటీ చేయబోదని, బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని కవిత స్పష్టం చేశారు.

# శ్రీ షిరిడి సాయి రామ్ మందిరంలో గురు పౌర్ణమి రోజున ప్రత్యేక పూజలు

పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ – శీనివాసరావు (శుభోదయం నూస్): పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలో జానపాడు రోడ్డులో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయి రామ్ మందిరంలో ది 10/7/2025 అనగా గురువారం గురు పౌర్ణమి పర్వదినము సందర్భంగా ఉదయం 5 గంటలకు బాబా వారికి కాకడ హారతి 5: 30 నిమిషాలకు మంగళ తోరణములు ఉదయం 6 గంటలకు బాబా వారికి విశేష ద్రవ్యములతో అభిషేకం జరుగును. 9 గంటలకు బాబా వారికి పుష్పార్చన కార్యక్రమం జరుగును. మధ్యాహ్నం 12 :00 గంటలకు మధ్యాహ్న హారతి అనంతరం తీర్థప్రసాద వినియోగం సాయంత్రం 6 :00 గంటలకు సంధ్య హారతిరాత్రి 9 గంటలకు సేజ్ హారతి కావున భక్త మహాశయులందరూ గురుపౌర్ణమి రోజున బాబా వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకుని బాబా వారి కృపకు పాత్రులు కావలసినదిగా శ్రీ షిర్డీ సాయిరాం మందిరం చైర్మెన్. శ్రీరామ్ వెంకట శ్రీనివాసరావు పిడుగురాళ్ల కమిటీ సభ్యులు కోరారు





# అంగరంగ వైభవంగా శ్రీ దుర్గా భవాని మాత ఆలయ 15వ వార్షికోత్సవం...

తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్),జూలై 9:మిలటరీ ఇంజనీరింగ్ సర్వీస్ ఆధ్వర్యంలో గ్యారేసన్ ఇంజనీరింగ్ (యుటిలిటీ) మూడ్ ఫోర్ట్ సిక్కు విలేజ్ లో నెలకొన్న శ్రీ దుర్గా భవాని మాత ఆలయ 15 వ వార్షికోత్సవం బుధవారం రోజున అంగరంగ వైభవం జరిగింది. బుధవారం ఉదయం 6 గంటలకు అభిషేకం 7 గంటలకు హోమం 8:30కు హారతి, తీర్థ ప్రసాదం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో ఫల్గుణి అమ్మవారి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు.

# అంగనవాడీలకు కనీస వేతన చట్టం అమలు చేయాలి : పెంచలమ్మ

(శుభోదయం న్యూస్) బిట్రగుంట: చాలీచాలని జీతాలతో, వెట్టిచాకిరి చేస్తున్న అంగనవాడి కార్యకర్తలకు కనీసవేతన చట్టం అమలు చేసి కనీసవేతనం 26వేలు ఇవ్వాలని, లేదంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకువర్తింపచేయాలని,బోగోలు మండలంఅంగనవాడివర్కర్స్ అండ్ హెల్పర్స్ సంఘం నాయకురాలుకామ్రేడ్ పెంచలమ్మ డిమాండ్ చేశారు.పనికిమాలిన యాప్ లు, పనిచేయనిసెల్ ఫోన్లు, ప్రభుత్వఅధికారులఅదనపుపని వత్తిళ్ళతోపిల్లలకునాలుగు అక్షరాలుకూడానేర్పలేనిస్థితిలో ఉన్నామనివాపోయారు.లేబర్ కోడ్ రద్దు,కార్మికసమస్యల పరిష్కారంకోసంబుదవారం దేశవ్యాప్తంగానిర్వహించిన సమ్మెలోభాగంగా,కప్పరాళ్ళతిప్ప కూడలినుండిస్థానికప్రభుత్వ కార్యాలయాలవరకుఅంగనవాడి కార్యకర్తలు,భవననిర్మాణ కార్మికులు,హమాలికూలీలు,ఆశ వర్కర్లు,సిఐటియుఆధ్వర్యంలో ర్యాలీనిర్వహించారు.తాసిల్దార్ ఎంపీడీవోలకు11డిమాండ్లతో కూడినవినతిపత్రాలు సమర్పించారు.ఈసందర్భంగా వారుమాట్లాడుతూ,వినతి పత్రంలోనిడిమాండ్లసాధనకు అసంఘటితకార్మికులంతాఏకమై పోరాటంచేయాల్సినఅవసరం ఉందన్నారు.పైకార్యక్రమంలో సిపిఎంనాయకులుతుమ్మల వెంకయ్య,చల్లనరహరి, అంగన్వాడినాయకులుసునీత, రజిత,అంకమ్మ,సుభాషిణి, ఆశాలనాయకురాలు దయామణి,హమాలీల నాయకుడుమల్లికార్జున,బత్తల రవిచంద్ర,ఎస్.కెబాదుల్లా,కాలేషా ఇజ్రాయిల్,తదితరులు పాల్గొన్నారు.



# సి ఐ టీ యూ ఆధ్వర్యంలో ర్యాలీ

### కార్మిక హక్కుల కోసం గళమెత్తిన ప్రజలు

ఉమ్మడి,అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్): సత్యసాయి జిల్లా కదిరిలో సిఐటియు ఆధ్వర్యంలో, రైతు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించబడింది. మహిళలు, పురుషులు, కార్మికులు, రైతులు ఈ ర్యాలీలో భారీగా పాల్గొన్నారు. కార్మిక, వ్యవసాయ, సామాజిక సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ఈ ర్యాలీ జనసాగరంగా మారింది.

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జి.ఎల్. నరసింహులు, పట్టణ కార్యదర్శి జగన్మోహన్, రైతు సంఘ నాయకులు సుధాకర్ రెడ్డి, రఫిక్, బాబ్జాన్, షేక్షావలి మున్సిపల్ యూనియన్ నాయకులు బాలకృష్ణ, తిరుపాల్, జనార్దన్, సివిల్ సప్లై యూనియన్ నాయకుడు శివప్రసాద్ పాల్గొని డిమాండ్లను ఉద్ఘాటించారు.

ప్రధాన డిమాండ్లు:

1. బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.
2. సమాన పనికి సమాన వేతనం కల్పించాలి.
3. స్కీం వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగ హోదా ఇవ్వాలి.
4. రైతులకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి.
5. 10గంటల పని విధానాన్ని రద్దుచేసి, 8గంటల విధానాన్ని అమలు చేయాలి.
6. స్కీం వర్కర్లపై రాజకీయ వేధింపులను తక్షణమే ఆపాలి.
7. నిత్యవసర ధరలు తగ్గించాలి.
8. అన్ని రంగాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

ఈ ర్యాలీ ప్రజాస్వామ్య పోరాటానికి నిదర్శనంగా నిలిచింది. కార్మికుల హక్కుల కోసం పోరాడే వేదికగా





ఈ సంఘాల పాత్ర అపూర్వమని నాయకులు పేర్కొన్నారు.

# సిఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ కార్మిక హక్కుల కోసం గళమెత్తిన కార్మికులు..

ఉమ్మడి,అనంతపురం జిల్లా బ్యూరో"నరేంద్ర " (శుభోదయం న్యూస్): సత్యసాయిజిల్లా, కదిరి నియోజకవర్గం తలుపుల మండలంలో సిఐటియు, ఆధ్వర్యంలో రైతు సంఘాల, అంగన్వాడి వర్కర్స్, ఆశా వర్కర్స్, స్పీకర్స్ వర్కర్స్ , ఎలక్ట్రీషన్ వర్కర్స్, వాటర్ మెన్స్ వర్కర్స్, ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించబడింది, మహిళలు, పురుషులు, కార్మికులు, రైతులు ఈ ర్యాలీలో భారీగా పాల్గొన్నారు. కార్మిక, వ్యవసాయ, సామాజిక సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ఈ ర్యాలీ జనసాగరంగా మారింది.

యూనియన్ లీడర్స్ ప్రభుత్వానికి మరియు అధికారులకు మా వర్కర్స్ డిమాండ్స్ త్వరలోనే పరిష్కరించాలని తెలియజేయడం జరిగింది. లేబర్ కోడ్స్ రద్దు చేయాలి, కార్మిక సమస్యలు పరిష్కరించాలి, కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలి, కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికుల సమాన పని సమన వేతనం ఇవ్వాలి, విశాఖ స్టీల్ ప్రభుత్వ సంస్థ ప్రైవేటీకరణ ఆపాలి,అని అధికారులకకు, ప్రభుత్వానికి మా డిమాండ్ లను కార్మికుల కష్టాలను చూస్తూ ఉన్నారు, ఏమి పట్టనట్టుగా ఉన్నారు. ప్రభుత్వం మా కష్టాలను గుర్తించి త్వరలోనే మా డిమాండ్లను మా సమస్యలను, తీర్చాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

ప్రధాన డిమాండ్లు:-

1. బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.
2. సమాన పనికి సమాన వేతనం కల్పించాలి.
3. స్కీం వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగ హోదా ఇవ్వాలి.
4. రైతులకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి.
5. 10గంటల పని విధానాన్ని రద్దుచేసి, 8గంటల విధానాన్ని అమలు చేయాలి.
6. స్కీం వర్కర్లపై రాజకీయ వేధింపులను తక్షణమే ఆపాలి.
7. నిత్యవసర ధరలు తగ్గించాలి.
8. అన్ని రంగాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

ఈ ర్యాలీ ప్రజాస్వామ్య పోరాటానికి నిదర్శనంగా నిలిచింది. కార్మికుల హక్కుల కోసం పోరాడే వేదికగా



ఈ సంఘాల పాత్ర అపూర్వమని నాయకులు పేర్కొన్నారు. అలాగే ఈ ఆశా వర్కర్స్,అంగన్వాడి వర్కర్స్, పంచాయతీ ఆఫీస్ వర్కర్స్,స్వీపర్ వర్కర్స్,ఎలక్ట్రిషన్ వర్కర్స్, వాటర్ వాటర్ మాన్ వర్కర్స్, చుట్టుపక్కల ప్రజలకు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.అలాగే రాలిని విజయవంతం చేయడం జరిగింది.

# బీర్కూర్ లో రెండు రోజుల పాటు శిక్షణా కార్యక్రమం.

బీర్కూర్,మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు డివిజన్ స్థాయిలో ఎల్లారెడ్డి మరియు బాన్సువాడ భౌతిక రసాయన జీవశాస్త్ర మరియు గణితం విషయ నిపుణులకు అటల్ తినకరింగ్ ల్యాబ్ కు సంబంధించిన విషయ అవగాహన కొరకు రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. హైద్రాబాద్ నుండి వచ్చిన నిపుణులు ఉపాధ్యాయులకు సృజనత్మకత, వినూతన ఆవిష్కరణ లకు పాఠశాల స్థాయి నుండి దేశములో ఉన్న సమస్య లకు పరిస్కారం ఈ అటల్ తినకరింగ్ ల్యాబ్ నుండి నాంది కానున్నది, శాశ్రీయ పరిగ్యానం పెంపొడించడానికి ఈ శిక్షణ తోడుపాడుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ సిద్ధిరామయ్య, మరియు ఎంఈఓ వెంకన్న ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ, ఎటిఎల్ ఇంచార్జ్ రామాంజనేయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మొహరం వేడుకలకు విరాళం

నల్లచెరువు, మండలం రిపోర్టర్ – మాలిక్ బాషా, జూలై09(శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలో నిర్వహించు మొహరం వేడుకలకు మండలానికి చెందిన తలారి లక్ష్మీనారాయణ దంపతులు రూ.10116లు ఆర్థిక విరాళం అందజేశారు.ఈ మొత్తాన్ని మొహరం పండుగ కమిటీ సభ్యులచేతికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా తమ గ్రామంలో నిర్వహించు మొహరం వేడుకలకు భక్తితో తమ వంతు ఆర్థిక చేయూతను అందివ్వడం ఆనందంగా ఉందన్నారు.మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి మొహరం వేడుకలు అంగరంగ వైభవంగా జరగడానికి సహకరించాలని కోరారు.గ్రామంలో కులమతాలకు అతీతంగా నిర్వహించు మొహరం వేడుకలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.



# ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి నిధులు మంజూరు రాష్ట్ర ప్రభుత్వం కృషివల్లే సాధ్యం : ఎమ్మెల్యే శ్రీ గణేష్




తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్) జూలై 9: రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ ఏరియాలో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం తీసుకున్న భూములకు కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన 303 కోట్లను కంటోన్మెంట్ బోర్డుకు వచ్చేలా చేసినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గానికి ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.హైదరాబాద్ నార్త్ సిటీ అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కంటోన్మెంట్ ప్రజల తరపున న ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ పోటా పోటిగా తామే నిధులు తెచ్చినం అనే విధంగా ప్రెస్ మీట్ లు పెట్టడం సిగ్గుచేటన్నారు.సొమ్ము రాష్ట్ర ప్రభుత్వానిది,సోకు కేంద్ర ప్రభుత్వానిది లాగా ఉందనీ విమర్శించారు.గత నవంబర్ లోనే రాష్ట్ర ప్రభుత్వం జీవో ద్వారా నిధులను కంటోన్మెంట్ బోర్డుకు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించి నిధులు బోర్డుకు వచ్చే విధంగా కృషి చేశామని పేర్కొన్నారు. నిధుల లేమితో కునారిల్లుతున్న కంటోన్మెంట్ బోర్డుకు 303 కోట్లు రావడంతో కంటోన్మెంట్ బోర్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, విద్యుత్తు తదితర మౌలిక వసతులకు నిధులు సమకూరినట్లు అయిందనీ తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం వల్లే కంటోన్మెంట్ బోర్డుకు 303 కోట్ల నిధులు వచ్చాయనీ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

### - : సీనియర్ నాయకుడు కొమ్ము రవి



తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివ కుమార్(శుభోదయం న్యూస్),జూలై 9: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ము రవి అన్నారు.చేర్యాల మండల ఆకునూర్ గ్రామములో పెద్ద ముత్తనీ సునీత పోషయ్య కు ఇటీవల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా,సోమవారం సీనియర్ నాయకుడు కొమ్ము రవి ఇల్లు నిర్మాణానికి శంకు స్థాపన చేశారు.అనంతరం కొమ్ము రవి మాట్లాడుతూ.. పేదల కళ్ళలో ఆనందం చూడడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి. -ఐక్య విద్యార్థి సంఘాలు.

శుభోదయం న్యూస్, మంచిర్యాల జిల్లా ప్రతినిధి శ్రీనివాస్:
కోటపల్లిలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్తినిల పట్ల అసబ్యకరంగా ప్రవర్తిస్తున్న ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని తక్షణమే సస్పెండ్ చేయాలని కోరుతూ జిల్లా గిరిజన అభివృద్ధి, సంక్షేమ శాఖ అధికారికి ఐక్య విద్యార్థి సంఘాలుగా ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఘటనలు జరగడం బాధాకరమని, సదరు ప్రధాన ఉపాధ్యాయుడు విద్యార్థులను అందంగా ఉన్నారంటూ మాట్లాడటం వారిని తాకరాని చోట తాకడం లాంటి పనులు చేస్తూ విద్యార్థులను మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వెంటనే సదరు ఉపాధ్యాయుడి పై పోక్సోచట్టం కింద కేసు నమోదు చేసి విధులను నుండి శాశ్వతంగా తొలగించాలని ఐక్య విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు మరియు పాలనాధికారి స్పందించి బాలికల ఆశ్రమ పాఠశాలలో మహిళ ప్రధాన ఉపాధ్యాయురాల్లను నియమించాలని తద్వారా మాత్రమే ఆశ్రమ పాఠశాలలపై విద్యార్థులు తల్లిదండ్రులు ఉన్నటువంటి అపోహలు దొరుకుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, జుమ్మిడి గోపాల్, బచ్చల అభిరామ్, వడ్లకొండ సంజయ్, పూరేళ్ళ నితీష్, సమ్మయ్య నాయక్ మరియు పలువురు పాల్గొన్నారు.

# ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇల్లు అర్హులకే ఇవ్వాలి : దార కళ్యాణి

మంచిర్యాల జిల్లా, (శుభోదయం న్యూస్) : బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో ఇండ్ల పట్టాలు అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు అర్హులకే ఇవ్వాలని బెల్లంపల్లి ఆర్డీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి,బెల్లంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ మాట్లాడుతూ పట్టణంలో కొన్ని సంవత్సరాలుగా నివసిస్తున్న 34 వార్డుల ప్రజలందరి చిరకాల కోరిక ఇళ్ల పట్టాల గురించి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడుస్తున్నా కూడా ఇప్పటివరకు వాటి ఊసే లేకుండా పోయింది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అనేకసార్లు ఇళ్ల పట్టాల కోసం



డీడీలు కట్టించి చాలా సార్లు ఇప్పించారు కానీ ఇళ్ల పట్టాలూ రావడం లేదు. అంతేకాకుండా అర్హులు అని చెప్పి వార్డుకి 25 మంది చొప్పున ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని జాబితా సిద్ధం చేశామన్నారు కానీ ఏ వార్డులో కూడా ఇందిరమ్మ ఇళ్ల ఊసే లేకుండా పోయింది. కావున స్థానిక ఎమ్మెల్యే అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయించవలసిన బాధ్యత వారిపై ఉంది కావున వెంటనే స్పందించి మంజూరు చేయగలరని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కునిరాజుల అరవింద్,తాండూరు మండల ఇన్చార్జ్ మద్దర్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు వేల్పుల రాజయ్య,వడ్నాలస్వామి, జీదుల రాములు,ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్,పట్టణ కోశాధికారి సంతోష అగర్వాల్, ఎర్రోజు శ్రీనివాస్,పుల్లే ప్రశాంత్, తోటపల్లి ఓం సాయి, కోదాటి కళావతి, రాఫిల్, పుల్లూరి రాము కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు



# బిసి పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపాలిటీ మండల కన్వీనర్ గా గట్టు మొగలయ్య

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామ నివాసి తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు మండల కన్వీనర్ గా గట్టు మొగలయ్య ముదిరాజ్ నియమించడం జరిగింది.తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమిస్తున్న బిసి పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ హక్కుల కోసం నా వంతు కృషి చేస్తానని తెలుపుతు ఇట్టి ఎన్నికకు సహకరించిన ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గ పట్టభద్రుల శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న,తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుధగాని హరి శంకర్ గౌడ్,రాష్ట్ర సమన్వయకర్త బంధారపు నరసయ్య గౌడ్,నియోజకవర్గ నాయకులు జేట్ట కృష్ణకి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వలిగొండ మండల పరిధిలోని నాతాళ్లగూడెం గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలించి,లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవలసినదిగా కోరారు.కలెక్టర్ హనుమంతరావుతో పాటు,హౌసింగ్ ఏఈ, సూపరింటెండెంట్ ఎండిఓ ఆఫీస్ ఏపీఎం,ఏపీవో పంచాయతీ సెక్రటరీ, సంబంధిత అధికారులు గ్రామ ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు.

### బీర్కూర్ లో వాహనాలు తనిఖీ చేస్తున్న ఏఎస్ఐ అమృ.

బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోనీ బైరాపూర్ రోడ్డు వద్ద ఏఎస్ఐ అమృ వాహనాలు తనిఖీ నిర్వహించారు. వాహన చోదకులు రోడ్డు నియమనిబంధనలు పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడుపుతున్న వాహనదారులకు జరిమాన విధించినట్లు ఏఎస్ఐ అమృ తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# భారత్ బంద్ విజయవంతం

### భారత్ బందులో పాల్గొన్న అంబేద్కర్ విద్యార్థి యువజన సమైక్య సంఘం అధ్యక్షులు కోలా నవీన్ కుమార్



కొనిజర్ల, జులై 9, రిపోర్టర్-నవీన్ (శుభోదయం న్యూస్): ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కరణం చేస్తూ కార్మికులు మరియు రైతులకు నష్టపరిచే చట్టాలను నిలుపుదల చేయాలని ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచిన రాష్ట్ర ప్రభుత్వంపై నిరసిస్తూ దేశవ్యాప్తంగా నిర్వహించిన భారత్ బంద్ విజయవంతం చేసిన ప్రజలకు అంబేద్కర్ విద్యార్థి యోజన సమైక్య సంఘం అధ్యక్షులు కోలా నవీన్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు స్థానిక మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ తీసుకొచ్చిందని దానిద్వారా ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటల వరకు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న జీవో నెంబర్ 282 వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వర్గంపై తన మార్కు రాజకీయ రాజకీయాల్లో చూపిస్తుందని ఇది దుర్మార్గమైనటువంటి చర్యాన్ని ఖండించారు సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం అమలకు నోచుకోలేదని నెలకు 26 వేల రూపాయలు చొప్పున వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రతను కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ అధ్యక్షులు ఆరంపల్లి మహేష్
కొనిజర్ల మండల అధ్యక్షులు ఎల్లారపు ఉపేందర్ ప్రవీణ్ మహేష్ శంకర్ చిన్ని మనోజ్ విజయసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కార్మిక వర్గం పోరాడాలి




కొనిజర్ల, జులై 9, రిపోర్టర్-నవీన్ (శుభోదయం న్యూస్): మండల కేంద్రంలో అఖిలపక్షాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న కార్మిక రైతంగా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ, సిపిఐ, సిపిఎం, అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో బందు సంపూర్ణంగా చేయడం జరిగింది కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక కార్మిక రైతాంగ వ్యతిరేకంగా నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతులకు ఉరితాడుగా తయారవుతున్నటువంటి పరిస్థితి నేడు ఉన్నది అదే విధంగా కార్మికులకు అనుకూలంగా ఉన్నటువంటి చట్టాలను మారుస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందని ఆరోపించారు నేడు దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతుంది ఈ సమ్మెలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు పార్టీ జిల్లా నాయకులు పాశం అప్పారావు మాట్లాడారు ఇటీవల 10:00 పని చేయాలని జీవో తీసుకురావడం అంటే కార్మికుల్ని బానిసలు చేయడం తప్ప మరొకటి కాదని చికాగో అమరవీరుల రక్తతర్పణతోనే సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ గంటల పని చేయాలని జీవో తీసుకురావడానికి చాలా దుర్మార్గమైన పరిస్థితి ఇప్పటికైనా కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు కార్మికుల స్థితిగతులు ఆలోచించి ఇచ్చినటువంటి జీవోను తక్షణమే రద్దు చేయాలని లేనియెడల కార్మిక,రైతు సోదరులతో పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని కార్మిక సంఘం నాయకుడు కంకణాల వేణుబాబు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి తడికమళ్ళ సీతారాములు, అరుణోదయ జిల్లా కార్యదర్శి గడ్డం లక్ష్మణ్, గుగులోతు శివ, కోయడ లక్ష్మీనారాయణ, బండిరామకృష్ణ, బల్లి కోటయ్య, వడ్డే సత్యం, రాచపల్లి రామారావు, సురబోయిన శ్రీహరి, మేడి కొండలరావు, కంకణాల పెద్ద అంకటి, తడకమల్ల వెంకటేశ్వర్లు, కొల్లు నాగేశ్వరరావు సిపిఐ, సిపిఎం, మండల జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై కార్మిక లోకం తిరగబడాలి

వలిగొండ మండల రిపోర్టర్ (మన శుభోదయం న్యూస్):బుధవారం కార్మిక,రైతు,వ్యవసాయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా వలిగొండ మండల కేంద్రంలో వందలాదిమంది కార్మికులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం భువనగిరి నల్గొండ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు సిఐటి జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాటూరు బాలరాజు మాట్లాడుతూ బ్రిటిష్ పూర్వకాలంలో కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులను బాలరాసే చర్యలకు పాల్పడుతుందని వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో కార్మిక కర్షకుల పొట్ట కొడుతూ కార్పొరేట్ అధిపతులకు భారీ రాయితీలు కల్పిస్తున్నారని ఇది పేదలను కొట్టి పెద్దలకు వేసే ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని విమర్శించారు
ప్రతి ఏటా దేశంలో ఒక కోటి 45 లక్షల కోట్ల రూపాయల రాయితీలను కార్పోరేట్ అధిపతులకు కల్పిస్తూ పేదలు వ్యవసాయ కూలీలు కార్మికుల వాడుతున్న నిత్యవసరాల ధరల్ని ఆకాశానికి పెంచుతూ వారిపై విపరీతమైన బారాలు వేస్తున్నారని విమర్శించారు. మరోవైపు దేశంలో స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయకుండా రైతులకు కనీసం మద్దతు ధరను కల్పించకుండా అక్రమంగా మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు.దేశంలోని ఏకైక వామపక్ష ప్రభుత్వంగా ఉన్న కేరళలో రైతులకు కనీస మద్దతు ధరను కల్పిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారన్నారు దేశాన్ని ఏలే బిజెపి కేరళ వామపక్ష ప్రభుత్వంలో ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు మరొకవైపు అనేక వ్యవసాయ కార్మిక సంఘాలు వామపక్ష పార్టీల పోరాట ఫలితంగా 2005 లో ఏర్పడిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ వ్యవసాయ కార్మికుల పొట్ట కొట్టే చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ఎత్తివేసి కార్మికుల హక్కులను తొలగించారని తిరిగి భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, వ్యవసాయకరం సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ లు మాట్లాడుతూ ఇప్పటికే దేశవ్యాప్తంగా 12 గంటల పని విధానాన్ని అమలు చేయకుండా ఒకవైపు పోరాటాలు చేస్తుంటే మరొకవైపు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 10 గంటల పని విధానాన్ని అమలు చేస్తూ జీవో తేవడం ఏంటని ప్రశ్నించారు రాష్ట్రంలో కాంగ్రెస్ మోడీ పద్ధతులను అనుసరిస్తుందా!! సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు దేశవ్యాప్తంగా బిజెపి అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో దళితులపై,గిరిజనులపై, మహిళలపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయన్నారు మరొకవైపు కార్మిక చట్టాల ఉల్లంఘన భారత రాజ్యాంగాన్ని మార్చాలని దుర్మార్గపు ఆలోచనలను బిజెపి ప్రభుత్వం మానుకోవాలని స్వాతంత్ర్యానికి పూర్వం కార్మికులు పోరాడు సాధించుకున్న చట్టాలను యధావిధిగా అమలు చేయాలని లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు బిజెపి నియంతృత్వంతో ఇదేవిధంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో కార్మిక లోకం పెద్ద ఎత్తున మరిన్ని పోరాటాల్లోకి వస్తారని హెచ్చరించారు.ఈ ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, రైతు సంఘం జిల్లా నాయకులు ఎలగందుల అంజయ్యలు మద్దతు తెలుపగా,ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందడి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు వెంకటేశం,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం,గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ



సభ్యులు గాజుల ఆంజనేయులు,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం, గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొండే నరసింహ,చేనేత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గర్దాసునరసింహ,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్,ఎన్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు,వేముల నాగరాజు,ఐద్వా మండల కార్యదర్శి బూడిద మనమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కలుకూరి రామచంద్రర్,జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి,గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పల్సం స్వామి,రేకల లక్ష్మీనారాయణ, ప్రజానాట్యమండలి మండల అధ్యక్షులు రుద్ర పెల్లి రామలింగం, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మైసొల్ల నరేందర్ వీరితో పాటు భవనిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సింగారం వెంకటేశం,కార్యదర్శి పోలేపాక శంకర్,గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉక్కుర్తి రాములు,ఐద్వా మండల సహాయ కార్యదర్శి శీలం ఇందిర,కెవిపిఎస్ మండల అధ్యక్షులు వేముల అమరేందర్,ఇతర ప్రజా సంఘాల నాయకులు కొండె కిష్టయ్య కొండూరు సత్తయ్య,చేగురి నరసింహ,మంగ బాలయ్య,చేగురి నగేష్,తదితరులు పాల్గొన్నారు



# శాఖంబరి మాతగా దివ్యదర్శనమిచ్చిన శ్రీ విద్యాధరి అమ్మవారు

## -విద్యాధరీ క్షేత్రంలో మూలా నక్షత్ర విశేష పూజలు

వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) జులై9: ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో మూలా నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరగగా, శాఖంబరి అవతారంలో శ్రీ విద్యాధరి అమ్మవారు భక్తులకు దివ్యదర్శన%శీ% కల్పించారు. బుధవారం తెల్లవారు జామున వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి అంకురార్పణ చేయగా, అనంతరం అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు, శాఖంబరి మాతగా అలంకరణ, లక్ష పుష్పార్చన, చండీ హెూమం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అయితే పురాతన కాలంలో రాక్షసుల అకృత్యాలకు క్షామం, కరువు, కాటకాదులు తీవ్రరూపం దాల్చగా, వాటి నుండి దేవతలు, ప్రజలను రక్షించడానికి సకల కళా స్వరూపిణి అమ్మవారు



శాఖాంబరి మాతగా అవతారం ఎత్తినట్లు స్పష్టం చేశారు. తద్వారా అమ్మవారు పండ్లు, ఫలాలు, ఆహారం అందించి ఆకలితీర్చినట్లు తెలిపారు. అయితే ఈ పర్వదిన సందర్భంగా శక్తిపీఠాలతోపాటు ప్రధాన ఆలయాల్లో ఉత్సవాలు నిర్వహిస్తారని చెప్పారు. ముఖ్యంగా శాఖంబరి అవతారం దుర్గాదేవి ప్రతిరూపంగా పురాణాలు బోధిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి యేటా శ్రీ విద్యాధరి



క్షేత్రంలో మూల నక్షత్ర మహెూత్సవం సందర్భంగా శాఖంబరి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.



# నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి

శుభోదయం న్యూస్ /పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి మహంకాళి జులై 10 : దేశవ్యాప్త సమ్మె లో భాగంగా ఈరోజు అంతర్గం మండల కేంద్రం నుంచి ర్యాలీ నిర్వహించి వినతి పత్రాన్ని స్థానిక డిప్యూటీ తహసీల్దార్కు గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు ఇవ్వడం జరిగింది.దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా ఈరోజు అంతర్గం మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ ఉద్యోగులు,కార్మికులు సమ్మెచేయడం జరిగింది. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోర్డ్ లు వెంటనే రద్దు చేయాలని తెలంగాణ ప్రభుత్వం 10.గంటల పనిచేయాలని 282 జీఓ తీసుకురావడం జరిగిందని అలాంటి జీఓ వల్ల కార్మికులపై తీవ్ర పని బారం మోపడమే కాకుండా పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని పంచాయతీ కార్మికులను వెట్టిచాకిరి చేయిస్తున్నారు పంచాయతీ కార్మికులకు 21000.రూపాయలను ఇవ్వాలని వాటిని కూడా ప్రభుత్వం చెప్పినట్టు గ్రీన్ ఛాండ్ ద్వారా వేతనాలు చెల్లించాలని మెమొరండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సి.ఐ. టీ. యు.మండల కన్వీనర్ ఆడారి నర్సింగరావు,దొంతుల పోచం,గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ అధక్షులు తుదురి శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి మాలెం సురేష్,పెంద్రు మల్లారెడ్డి,రాపోలు విధ్యకర్ రావు, కొండ .పితంబర్,పశుల భీమయ్య,అలకుంట రాజేష్,శ్యామ్,శంకర్,భాగ్య మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# వరి నారుమడిలో తీసుకోవలసిన యాజమాన్య చర్యలపై అవగాహన

మంచిర్యాల జిల్లా (శుభోదయం న్యూస్)
మందమర్రి మండలం సారంగపల్లి గ్రామ శివారులోని వరి నారుమల్లను పరిశీలించిన చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు భానోత్ ప్రసాద్,
వరి మొలక బాగా విచ్చుకున్న తదుపరి ఎత్తుగా తయారుచేసిన బెడ్ల వంటి నారుమలపై పలుచగా చల్లుకొని నారు పెంచుకోవాలని, రెండు నుంచి మూడు ఆకుల దశలో ఎకరా నారుమడికి ఒకటి నుంచి రెండు కిలోల డిఏపి, అరకిలో పొటాష్ అందించాలని, వర్షాలు ఎక్కువగా వచ్చినప్పుడు నీరు నిల్వ ఉండి నారు నీటిలో మునిగి కుళ్లిపోకుండా కాలువల ద్వారా తీసివేయాలని, ముఖ్యంగా నారు మల్లలో ఐరన్ మరియు జింకు సూక్ష్మ పోషకాల లోపం ఎక్కువగా ఉంటుందని, నివారణకు బాగా చివికిన పశువుల పేడను నారుమడి తయారు చేసుకున్నప్పుడే బురద లో వేసుకోవాలని, లోప లక్షణాలు కనిపించినప్పుడు సూక్ష్మ పోషకాల మిశ్రమం ఐదు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి వరి నారు పై పాటుగా పిచికారి చేసుకోవాలని, నారు తీసి పొలములో నాటడానికి వారం రోజుల ముందుగా ఒక ఎకరా నారుమడిగి 750 గ్రాముల కార్బోఫురాన్ గుళికలు పలుచగా నీరు ఉంచి చల్లుకోవాలని తద్వారా



ప్రధాన పొలంలో కాండం తొలుచు పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చునని, పురుగుమందుల పిచికారి రూపంలో రైతుకి పెట్టుబడి కూడా తగ్గుతుందని తెలిపారు. వెంట ఏవో కిరణ్మయి, ఏఈఓ ముత్యం తిరుపతి రైతులు కమలా మనోహర్రావు, పుల్లారెడ్డి, రాజయ్య, ఆసంపల్లి రాజయ్య, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు

# హెచ్ఎం అట్టెం అశోక్ వేధింపుల కారణంగా రోడ్డుపై బైఠాయించిన విద్యార్థినిలు



మంచిర్యాల జిల్లా (శుభోదయం న్యూస్):
కోటపల్లి మండల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు రోడ్డెక్కారు.ఉదయం ఒక్కసారిగా పాఠశాల నుండి బయటకు వచ్చిన విద్యార్థులు రోడ్డు పైకి వచ్చి పీవో మేడమ్ రావాలి అంటూ నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించారు.పాఠశాల హెచ్ఎం అట్టెం అశోక్ వేధింపుల కారణంగానె విద్యార్థులు ఆందోళన బాట పట్టినట్టు తెలుస్తోంది.రెండు రోజుల క్రితం ఇలానే విద్యార్థులు రోడ్డుపైకి రాగా పాఠశాల హెచ్ఎం ని బుజ్జగించి పాఠశాలలోకి తీసుకెళ్లాడు.ఈ విషయమై పూర్తి విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాల్సిన ఐటీడీఏ ఉన్నతాధికారులు నిర్లక్ష్యం కారణంగా మరోసారి విద్యార్థులు రోడ్డు పైకి ఎక్కినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.బాలికల పాఠశాలలో మహిళ హెచ్ఎం ఉంటే ఇలాంటి ఇబ్బందులు ఎదురుకావనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి.
స్థానిక ఎస్సై రాజేందర్, ఏడిటిడిఓ పురుషోత్తం, డిటిడిఓ జనార్దన్ ఈ విషయమై విద్యార్థులతో విచారణ జరిపి పూర్తి విషయాలు వెల్లడిస్తామని అధికారులు పేర్కొన్నారు..

# తుమ్మిడిహెట్టి వద్ద నీళ్లు లేవు అనేవారికి,

# నీటిని చూసి కనువిప్పు కలగాలి

## - సిర్పూర్ ఎమ్మెల్యేపాల్వాయి హరీష్ బాబు

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా (శుభోదయం న్యూస్)కౌటాల మండలంలోని తుమ్మిడిహెట్టి గ్రామం వద్ద గల ప్రణహిత సంగమ క్షేత్రాన్ని సందర్శించిన సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు.
ఈ సందర్భంగా ఉధృతంగా ప్రవహిస్తున్న వార్ధా వైన్ గంగా నదుల సంగమ స్థలాన్ని పరిశీలించి మీడియాతో మాట్లాడటం జరిగింది. ఈ సంవత్సరం ఇది వరకే 30-40 టి.ఎం.సి ల నీరు తుమ్మిడి హెట్టి నుండి దిగువనున్న గోదావరిలో కలిసిపోయాయని, ప్రతి సంవత్సరం 200 టీఎంసీలకు తక్కువ కాకుండా నీటి లభ్యత ఉన్నా గతంలో కేసీఆర్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు దోచిపెట్టడానికి కాళేశ్వరం వద్ద మేడిగడ్డ బ్యారేజ్ నిర్మించారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తుమ్మిడి హెట్టి ప్రాజెక్ట్ను పునరుద్ధరిస్తామని తెలిపారని,ఇప్పటివరకు డిపిఆర్ కూడా సిద్ధం చేయలేదని అన్నారు. ఈరోజు సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజాభవన్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్నారని, తుమ్మిడి హెట్టి వద్ద ఉన్న నీటి ఉధృతిని వారికి తెలియజేయడానికి ఈ ప్రాంతాన్ని సందర్శించి లైవ్ వీడియో ద్వారా సందేశాన్ని పంపించానని తెలిపారు. వెంటనే సమగ్ర రిపోర్టు తయారు చేసి తుమ్మిడి హెట్టి ప్రాజెక్టును నిర్మిస్తే ప్రాణహిత నుండి చేవెళ్ల వరకు నీటిని మళ్లించవచ్చని తెలిపారు. ఎల్లంపల్లి వరకు కేవలం గ్రావిటీ ద్వారా నీటిని తరలించి, ఎల్లంపల్లి నుంచి ఇప్పుడున్న లిఫ్ట్ లను ఉపయోగించుకుంటే సరిపోతుందని, తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం వచ్చే



ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, కౌటాల మండల అధ్యక్షులు కుంచాల విజయ్, మోతీరాం, బనార్కర్ సాయి, మేకల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నాచగిరి క్షేత్రంలో మొక్కలు నాటిన చైర్మన్ రవీందర్ గుప్త

వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) జులై 9: వనమహెూత్సవంలో భాగంగా బుధవారం వర్గల్ మండలంలోని ప్రసిద్ధ నాచగిరి క్షేత్రం వద్ద ఆలయ పాలకమండలి చైర్మన్ రవీందర్ గుప్త, ధర్మకర్తలు మొక్కలు నాటారు. మొదటగా పాలక మండలి సభ్యులు శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో దేవాదాయశాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు, పాలక మండలి సభ్యులు



జగ్గయ్యగారి శేఖర్ గుప్త, దేశపతి ఉషశ్రీ రాజశేఖర శర్మ, తిరుమల రావు, రుద్ర శ్రీహరి, కొత్తపల్లి శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, జగన్నాథచార్యులు, సిబ్బంది సుధాకర్, పాండు, నరేందర్, అర్చకులు గోపాల కృష్ణ శర్మ, హరి ప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# పట్టా భూముల్లో ఫారెస్ట్ అధికారులు చెట్లు నాటడం అన్యాయం

## సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా (శుభోదయం న్యూస్) కాగజ్ నగర్ మండలంలోని మోసం శివారులోని పట్టా భూముల్లో ఫారెస్ట్ అధికారులు చెట్లు నాటి స్వాధీనం చేసుకుంటున్నారనే సమాచారం మేరకు ఆ ప్రాంతాన్ని సందర్శించిన సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ రైతులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు ఉన్నా వారిని సాగు చేసుకోకుండా ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని, చెట్లునాటి స్వాధీనం చేసుకోవడానికి అత్యుత్సాహం చూపిస్తున్నారని విమర్శించారు. కనీసం రెవెన్యూ మరియు అటవీశాఖ మధ్య జాయింట్ సర్వే నిర్వహించి హద్దులను నిర్ణయిస్తే రైతులకు న్యాయం చేసిన వారు అవుతారని తెలిపినా కూడా ఫారెస్ట్ అధికారులు పెడచెవిన పెడుతున్నారని, ఈ దౌర్జన్య విధానాన్ని ఖండిస్తున్నామని తెలియజేశారు.ఒకవైపు ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలు ఈ విధంగా ఉంటే జీవో నెంబర్ 49 ద్వారా మొత్తం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాను టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్గా ప్రకటించడం కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద నీతికి నిదర్శనమని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో పోడు రైతులను గాని, అటవీ భూమిని సాగు చేసుకుంటున్న రైతులను గాని ఇబ్బంది పెట్టబోమని, వారికి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీని తుంగలో తొక్కి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టా భూములున్న రైతులను కూడా ఇబ్బంది పెడుతుందని విమర్శించారు. రైతులతో కలిసి కలెక్టర్ ని కలుస్తామని, జాయింట్ సర్వే నిర్వహించే



వరకు ఈ భూముల్లో చెట్లు నాటడం మానుకోవాలని ఫారెస్ట్ అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమ్మనగంటి సాంబయ్య, బాధిత రైతులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ ప్రభుత్వ ఆసుపత్రి పనులను పర్యవేక్షించి ఎమ్మెల్యే దివాకర్ రావు


మంచిర్యాల నియోజకవర్గం.(శుభోదయం న్యూస్)
లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ ప్రభుత్వ ఆసుపత్రి పనులను పర్యవేక్షించి పత్రిక సమావేశం నిర్వహించిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఈనెల 13వ తారీకు న ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవ ఏర్పాట్లతో పాటు అధికారులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ ఈనెల 13 వ తారీకునా ప్రభుత్వాసుపత్రిని ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనరసింహ్మా , ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,పంచాయతీరాజ్ ,



గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, వారితో పాటు వివిధ శాఖల మంత్రులు పాల్గొంటారు.అనంతరం దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామంలోని శివారంలో బహిరంగ సభలో పాల్గొంటారు అని చెప్పారు.అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర సహాయక కార్యదర్శిగా మహంకాళి సంపత్ నియామకం

గోదావరిఖని టౌన్, రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్): పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని బుధవారం రోజున ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డి జే ఎఫ్) రాష్ట్ర కమిటీ నియామకం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి సారథ్యంలో రాష్ట్ర కమిటీని నియమించారు. ఈ కమిటీలో గోదావరిఖని కి చెందిన మహంకాళి సంపత్ శుభోదయం పెద్దపెల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ను రాష్ట్ర సహాయక కార్యదర్శిగా నియమించినట్లు మానసాని కృష్ణారెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా కమిటీ,రామగుండం నియోజక వర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిల్లి రాజమౌళి, ప్రధాన కార్యదర్శి సదన్ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.



# ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యం

## -పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జూలై -9: పెద్దపల్లి మండలం లో చీకురాయి, బోజన్నపేట, హనుమంతునిపేట గ్రామాల్లో బుధవారం రోజున సీసీ రోడ్లు,డ్రైనేజీలు మరియు మహిళా శక్తి టైలరింగ్ సెంటర్ భవనం శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన తదుపరి పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పట్టాలను అందజేసి ముగ్గులు పోసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన. పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.అనంతరం హనుమంతునిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే విజయరమణ రావు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం కోసం కృషి చేస్తున్నామని. అలాగే సంవత్సరం నర కాలంలోనే ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ లు నిర్మాణలు చెప్పట్టడం జరుగుతుందాని గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు మౌళిక వసతులు కలిపించే విధంగా ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు..

తొమ్మిది రోజుల్లోనే రైతన్నల ఖాతాల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయాన్ని అందించామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం



చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్న ఖాతాల్లో రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని జమ చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. గత పది సంవత్సరాలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూశారు కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందాని అలాగే దేశంలో ఎక్కడా లేనివిధంగా



పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ. 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ.38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు.

పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో నూతనంగా ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా ఇప్పటి వరకు 100 మంది చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరిగిందని కార్పొరేట్ స్థాయి వైద్యం ప్రభుత్వం ఆసుపత్రి లో అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ప్రకటించడంతో సీడ్ కంపెనీలు వరి విత్తనాలు ఉచితంగా ఇవ్వడంతో పాటు ఆ పంట రైతు చేతికొచ్చే వరకు సీడ్ కంపెనీలే ఖర్చులు భరిస్తున్నాయని. అంతేకాకుండా గత సంవత్సరము కంటే రెండు వేల రూపాయలు కంపెనీలు పెంచడంతో రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు లాభం వస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సన్న వడ్లకు బోనస్ పెంచడంతో సీడ్ కంపెనీలు కూడా రైతులకు లాభాలు చేయక తప్పడం లేదు అన్నారు. ఈ వేసంగిలో గుంట ఎండకుండా సాగునీరు అందించడం జరిగిందని. ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈ,మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ జడ్పీటీసీ బండారి రామూర్తి, మాజీ ఎంపీపీ సందనవేణి రాజేందర్, మార్కెట్ వైస్ చైర్మన్ కుర్ర మల్ల రెడ్డి,మాజీ కౌన్సిలర్లు నుగ్గిళ్ల మల్లన్న,భూతగడ్డ సంపత్,సయ్యద్ మస్రత్, కదర్ల శ్రీనివాస్, కలవేణి మహేందర్, శ్రీనివాస్, కుమార్, సదయ్య, రమేష్, శ్రీనివాస్, సందీప్, మనోజ్, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయకుంటే మోడీని గద్దె దించుట తప్పదు

## సిఐటియు జిల్లా అధ్యక్షులు

శుభోదయం న్యూస్/ పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మహంకాళి జులై 9:దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఈరోజు ఇచ్చిన సమ్మెలో పాల్గొని జయప్రదం చేసిన కార్మిక వర్గానికి విప్లవ జేజేలు. సమ్మెలో భాగంగా ఈరోజు సిఐటియు గోదావరిఖని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో ప్ల కార్డ్స్ తో నిరసన తెలియజేయడం జరిగింది.అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత సంస్కరణలను వేగవంతం చేస్తూ అతి ఉత్సాహంతో కార్మిక హక్కులను పెట్టుబడిదారులకు, కార్పొరేట్ వ్యక్తులకు తాకట్టు పెట్టడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఈ ప్రయత్నాలు మానుకోకుంటే తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకువచ్చింది కేవలం కార్పొరేట్ వ్యక్తుల సౌలభ్యం కోసమేనని అన్నారు. అదేవిధంగా కార్మికులకు కనీస వేతనంలో 26,000 ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ప్రభుత్వ రంగాన్ని పరిరక్షించాలని తదితర డిమాండ్ల సాధన కోసం జరిగిన ఈ సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు, సింగరేణి కాంటాక్ట్ కార్మికులు, ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్మికులు, హమాలీ కార్మికులు, తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేశారని అన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తమ తప్పుడు విధానాలను




మార్చుకోకుంటే భవిష్యత్తులో తీవ్రమైన ఆందోళనలు తప్పవని మోడీని గద్దె దించుడు కాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి మేదరి సారయ్య,నాయకులు నెర్వట్ల నరసయ్య, కట్ల శివకుమార్, రాజయ్య, కృష్ణ కుమార



# యనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించిన డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి

రామగుండం మండలం, రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్):వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం మల్కాపూర్ లోని యనిమాల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి సందర్శించారు. కుక్కలకు వాక్సినేషన్ , స్టెరిలైజేషన్ కొనసాగించడానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఆ తరువాత అడ్డగుంటపల్లి వ్యాపారస్థులకు ట్రేడ్ లైసెన్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్లు కిరణ్, నాగ భూషణం ,కుమార స్వామి ,మెప్మా సి ఓ శమంతకమణి తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూర్ గ్రామ సంఘాలలో మహిళా సంబరాలు.

బీర్కూర్,మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):మహిళా శక్తి సంబరాల లో భాగంగా బీర్కూర్ గ్రామంలో బీర్కూర్ గ్రామ సంఘాలలో మహిళా సంబరాలు జరుపుకోవడం జరిగింది 2024 బి2025 సాధించిన ప్రగతి మరియు 2025 ,2026 భవిష్యత్తు ప్రణాళిక కార్యక్రమాలు చేయడం జరిగింది. మండల సమైక్ అధ్యక్షురాలు బి సుభద్ర మండల సమైక్య కార్యదర్శి పద్మ గ్రామ సంఘం అధ్యక్షురాలు నాగమణి , సుల్తానా వివో ఏలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో మహిళా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర నూతన కార్యవర్గం ఎంపిక

### జాతీయ కార్యదర్శిగా పిల్లి రాజమౌళి మరియు

### రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా కనుకుంట్ల రమేష్



రామగుండం మండలం, రిపోర్టర్- తిరుపతి,(శుభోదయం న్యూస్): పెద్ద పల్లి జిల్లా కేంద్రంలో నందన గార్డెన్ లో బుధవారం రోజున జరిగిన టువంటి డి జే ఎఫ్ ఈసీ మీటింగ్ లో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి జె ఎఫ్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షున్ని కార్యవర్గాన్ని అభినందించడం జరిగింది. ఈ ఎన్నికల కార్యక్రమంలో ఎన్నికల పర్యవేక్షకులుగా బడికెల కృష్ణ మోకినపల్లి బద్రి వ్యవహరించడం జరిగింది. ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొరపాక రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కనుకుంట్ల రమేష్, రాష్ట్ర కార్యదర్శి సాగంటి మంజుల, డి జే ఎఫ్ జాతీయ కార్యదర్శిగా పిల్లి రాజమౌళి ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి జె ఎఫ్ జాతీయ పిఆర్ఓ మామిడి స్వామి డి జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కన్నూరి జేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయకుంటే మోడీని గద్దె దించుట తప్పదు

## -వేల్పుల కుమారస్వామి సిఐటియు జిల్లా అధ్యక్షులు



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఈరోజు ఇచ్చిన సమ్మెలో పాల్గొని జయప్రదం చేసిన కార్మిక వర్గానికి విప్లవ జేజేలు. సమ్మెలో భాగంగా ఈరోజు సిఐటియు గోదావరిఖని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని మెయిన్స్ చౌరస్తాలో ప్ల కార్డ్స్ తో నిరసన తెలియజేయడం జరిగింది. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత సంస్కరణలను వేగవంతం చేస్తూ అతి ఉత్సాహంతో కార్మిక హక్కులను పెట్టుబడిదారులకు, కార్పొరేట్ వ్యక్తులకు తాకట్టు పెట్టడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఈ ప్రయత్నాలు మానుకోకుంటే తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకువచ్చింది కేవలం కార్పొరేట్ వ్యక్తుల సౌలభ్యం కోసమేనని అన్నారు. అదేవిధంగా కార్మికులకు కనీస వేతనంలో 26,000 ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ప్రభుత్వ రంగాన్ని పరిరక్షించాలని తదితర డిమాండ్ల సాధన కోసం జరిగిన ఈ సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు, సింగరేణి కాంటాక్ట్ కార్మికులు, ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్మికులు, హమాలీ కార్మికులు, తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేశారని అన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తమ తప్పుడు విధానాలను మార్చుకోకుంటే భవిష్యత్తులో తీవ్రమైన ఆందోళనలు తప్పవని మోడీని గద్దె దించుడు కాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి మేదరి సారయ్య నాయకులు నెర్వట్ల నరసయ్య, కట్ల శివకుమార్, రాజయ్య, కృష్ణ కుమార్, తిరుపతి, పరశ రాములు, అంజయ్య, మల్లేష్, గణేష్, సురేష్, రాంబాబు, కోమల, రోజా తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన సార్వత్రిక సమ్మె... హక్కుల కోసం నినదించిన గొంతుకలు...

## -సమ్మెలో పాల్గొన్న వందలాది మంది కార్మికులు...

కోదాడ,జూలై 9 శుభోదయం న్యూస్.

ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కోదాడలో చేపట్టిన సార్వత్రిక సమ్మె బుధవారం విజయవంతం అయింది. వందలాది మంది కార్మికులు రోడ్డుపై భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. హక్కుల కోసం తమ గొంతుకలతో నినదించారు.కార్మిక సంఘాల జెండాలతో ప్రయాణం రెప రెప లాడింది. వాణిజ్య, వ్యాపార సంస్థలు బంద్ చేయించారు. ప్రజాసంఘాల కళాకారులు ఆట.. పాటలతో ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. డివిజన్ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో పలు సంఘాల,రాజకీయ పార్టీల నాయకులు, కార్మిక సంఘాల సిఐటియు నాయకులు రాధాకృష్ణ మాట్లాడుతూ ....బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారులకు వచ్చి కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ. కార్మికులు 100 సంవత్సరాలు పోరాడి త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు పరుస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తిసుక వచ్చిందన్నారు వాటిని కార్మిక వర్గాల హక్కులను హరించినట్లేనని అన్నారు కార్మికులందరూ సంగటితమై బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు పరిచేంతవరకు పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




# ఐఎన్టీయూసీ నాయకుని మృతికి నివాళులర్పించి, కుటుంబాన్ని పరమర్శించిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

రామగుండం మండలం, రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్): ఐఎన్టీయూసీ సీనియర్ నాయకుడు కన్నాల నరసయ్య మృతి చెందగా ఆయన మృతదేహానికి రామగుండం శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబాన్ని పరమర్శించారు. నాయకులు నారాయణదాసు మారుతి, కొడి రామకృష్ణ తదితరులున్నారు.

